క్లుప్తంగా

ఆర్థికసాయం అందజేత


ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

అర్వపల్లి : కొమ్మాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వల్లెపు రమేష్ భార్య రాధిక ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడింది. దీంతో సోమవారం ఆ కుటుంబాన్ని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు గంగదెరి వెంకట్ పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుంట్ల గోవర్ధన్‌రెడ్డి, రాచకొండ యాదగిరి, బయ్య కృష్ణ, దూది గామ సంపత్, తిరుపతయ్య, యుగంధర్, వంశీ, యాకయ్య, యల్లయ్య పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ


నివాళులర్పిస్తున్న నాయకులు

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని చీదెళ్ల గ్రామానికి చెందిన టీయూటీఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు లచ్చిమళ్ల వెంకన్న తండ్రి సైదులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో సోమవారం మృతుడి కుటుంబాన్ని యాదాద్రి జిల్లా అధ్యక్షుడు కడెం సోమయ్య పరామర్శించారు. అనంతరం సైదులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఉయ్యాల భిక్షమయ్య, పంతంగి సత్తయ్య, పాల్వంచ హరికిషన్, వల్లమల్ల భాస్కర్, మేకల సూరిబాబు, కుమ్మరికుంట్ల కృష్ణయ్య, గుండమల్ల మధుకర్, మచ్చ నర్సింహ యాదవ్ పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

మునగాల : ముకుందాపురం పరిధిలోని ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో సోమవారం కోదాడ ఎమ్మెల్యే పద్మావతి జన్మదినం సందర్భంగా గణపవరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు కేతిరెడ్డి మోహన్‌రెడ్డి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకురాలు గంధం జానకమ్మ, సామాజిక కార్యకర్త గంధం సైదులు వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు.

2వేల మందికి అన్నదానం


మధుకర్‌రెడ్డికి కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే

అర్వపల్లి : యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గుడిపల్లి మధుకర్‌రెడ్డి జన్మదిన వేడుకలను జాజిరెడ్డిగూడెంలో సోమవారం ఎమ్మెల్యే మందుల సామేల్ సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేక్ కట్‌చేసి మధుకర్ రెడ్డికి తినిపించారు. అలాగే 2వేల మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సామేల్ కుమారుడు మందుల సూర్యకిరణ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, తదితరులు పాల్గొన్నారు.

జాడలేని భూసార పరీక్షలు

- రైతులకు కొరవడిన అవగాహన
- ఇష్టానుసారంగా ఎరువుల వినియోగం
- నిస్సారమవుతున్న నేల


వాల్యతండాలో భూసార పరీక్షలు చేయకుండానే సాగుకు భూమిని సిద్ధం చేస్తున్న రైతు

చివ్వెంల : మండలంలో గత రెండు సంవత్సరాలుగా పంట పొలాల్లో భూసార పరీక్షలు చేయడం లేదు. పంటల సాగుకు ముందు భూసార పరీక్షలు నిర్వహించక, నేలలోని పోషక విలువల గురించి తెలియడంలేదు. రైతులు అవగాహన లేమితో ఇష్టానుసారంగా రసాయనిక ఎరువులు వినియోగిస్తున్నారు. ఫలితంగా నేల నిస్సారమవుతోంది.

నిరుపయోగంగా భూసార పరీక్షల కిట్లు..

రెండు సంవత్సరాల క్రితం గత ప్రభుత్వం రూ.లక్షలాది రూపాయలతో భూసార పరీక్షల సామగ్రిని కొనుగోలు చేసి క్లస్టర్ల వారిగా వ్యవసాయ అధికారులకు పంపిణీ చేసింది. కానీ పరీక్షలకు కావాల్సిన రసాయనాలు అందుబాటులో లేకపోవడంతో అవి నిరుపయోగంగా మారాయి.

అవగాహన సదస్సులకే పరిమితం..

భూసార పరీక్షలు, రసాయనిక ఎరువులు, పురుగుల మందుల వాడకం గురించి వ్యవసాయ అధికారులు రైతు వేదికల్లో రైతులకు ప్రత్యేక సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పిస్తున్నారు. ఏయే విత్తనాలు ఎంపిక చేసుకోవాలో వివరిస్తున్నారు. కానీ వేసవిలో భూసార పరీక్షలు నిర్వహించి ఎరువులను ఏయే మోతాదులో వినియోగించాలో తెలియజేస్తే మరింత ప్రయోజనకరంగా ఉంటుందని రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. భూసార పరీక్షలు నిర్వహించకపోవడంతో రైతులు నష్టపోవాల్సి వస్తోంది.

అయోమయంలో రైతులు..

రైతులు సాగు పనులు మొదలు పెట్టిన సమయంలో నేల స్వభావం తెలియాలి. నేలలో ఏయే పంటలు వేస్తే ఎక్కువ దిగుబడి వస్తుంది.. ఎంత మోతాదులో ఎరువులు వినియోగించాలో తెలియక రైతులు అయోమయానికి గురవుతున్నారు. ప్రభుత్వం స్పందించి భూసార పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

భూసార పరీక్షలు చేయించాలి

ప్రభుత్వం భూసార పరీక్షలు నిర్వహించి రైతులకు ఎరువుల వాడకం, ఏ పంటలు వేసుకోవాలో అవగాహన కల్పించాలి. అప్పుడే రైతులకు ఉపయోకరంగా ఉంటుంది. భూమిలో ఏ పోషకాలు ఉన్నాయో, ఏ ఎరువులు వాడాలో తెలియడంలేదు.

– కొండ వెంకన్న, రైతు, వట్టిఖమ్మంపహాడ్

రసాయనాలు అందుబాటులో లేవు

భూసార పరీక్షలకు సంబంధించి మండలానికి మూడు కిట్లు పంపిణీ చేశారు. కానీ రసాయనాలు రాకపోవడంతో వాటిని వినియోగించడం లేదు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తాం.

– ఎ.ఆశాకుమారి, మండల వ్యవసాయ అధికారి

ఘనంగా శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణం


తుంగతుర్తి : దేవునిగుట్టతండాలో స్వామివారికి తలంబ్రాలు, పట్టువస్త్రాలు తెస్తున్న ఎమ్మెల్యే


తిరుమలగిరిలోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

తుంగతుర్తి : తుంగతుర్తి మండల పరిధిలోని దేవునిగుట్ట తండాలో శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణం మహోత్సవాన్ని సోమవారం కనులపండువగా నిర్వహించారు. స్వామివారి కల్యాణానికి ఎమ్మెల్యే మందుల సామేల్ పట్టు వస్త్రాలు, తలంబ్రాలు తీసుకువచ్చారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలు తీసుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని కోనేరును పరిశీలించారు. ఆలయం వద్ద తగిన సౌకర్యాలు కల్పించడానికి తన వంతు కషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ వేడుకల్లో గ్రామ అధ్యక్షుడు గుగులోతు కాలు, గుగులోతు భాస్కర్, కాంగ్రెస్ నాయకులు ఓరుగంటి సత్యనారాయణ, దాయం ఝాన్సీ రాజిరెడ్డి, సుంకరి జనార్దన్, మండల ఉపాధ్యక్షుడు చింతకుంట్ల వెంకన్న, ఎస్సీ సెల్ అధ్యక్షుడు తప్పెట్ల శంకర్, ఆలయ అర్చకులు రామాచార్యులు వివిధ గ్రామాల నాయకులు, దేవుని గుట్ట తండా గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : తిరుమలగిరి మున్సిపాలిటీలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆరాధన సేవాకాలం, బాల భోగం, సుదర్శన హవనం, పూర్ణాహుతి, చక్ర స్నానం, ధ్వజారోహన శ్రీ పుష్పయాగం, తీర్థ ప్రసాద గోష్టి జరిపారు. హోమం, చక్రస్నానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ముక్కిరాల రఘువర్ధన్, వెంకటరమణాచార్యులు, శ్రీకర్, నర్సింహాచార్యులు, దేవాలయ చైర్మన్ గొట్టిపర్తి వెంకటేశ్వరరావు, ఇమ్మడి వెంకటేశ్వర్లు, పి.రమేష్, సత్యనారాయణ, వెంకన్న, రాజు, శ్రీను, ఉపేందర్, రఘువర్దన్ తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ ఆధ్వర్యంలో ప్రార్థనలు


ప్రార్థనల్లో పాల్గొన్న క్రైస్తవులు

భానుపురి : దేశ అభివృద్ధి కోసం సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ ఆధ్వర్యంలో సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని బీబీగూడెంలో సోమవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దుర్గం ప్రభాకర్ మాట్లాడారు. దేశం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ధరావత్ లాకునాయక్, పట్టణ అధ్యక్షుడు గాబ్రియేల్, నియోజకవర్గ అధ్యక్షుడు జలగం జేమ్స్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ జాన్‌పాల్, కోశాధికారి స్పర్గన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీ


సామాజిక తనిఖీ చేస్తున్న అధికారులు

నాగారం : 2023–24 ఆర్థిక సంవత్సరం మూడో విడత ఉపాధి హామీ పనులకు సంబంధించి మండల పరిధిలోని నాగారంబంగ్లా గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం సామాజిక తనిఖీ గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉపాధిహామీ పథకంలో నిర్వహించిన పంట కాలువల పూడికతీత, చెరువుల పునరుద్ధరణ, తెలంగాణకు హరితహారం, నర్సరీలు, అంతర్గత రోడ్ల నిర్మాణం తదితర పనులను, పనిచేసిన కూలీల వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రవి, పంచాయతీ కార్యదర్శి శోభన్‌బాబు, ఫీల్డ్ అసిస్టెంట్ కొడవకంటి వెంకన్న, డీఆర్పీ శ్రీలత, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో విజేతలకు బహుమతులు ప్రదానం


బహుమతులు పంపిణీ చేస్తున్న ఎంపీటీసీ

మఠంపల్లి : మండలంలోని భీల్యానాయక్‌తండాలో స్థానిక యూత్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో విజేతలకు ఎంపీటీసీ ధరావత్ శారీనాయక్ సోమవారం బహుమతులు పంపిణీ చేశారు. అదేవిధంగా ఆయన భార్య మీరాలమ్మ జ్ఞాపకార్థం యూత్ సభ్యులకు క్రీడా దుస్తులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. మారుమూల తండాలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మండల వైస్ చైర్మన్ బానోతు బాబునాయక్, మాజీ వార్డు సభ్యులు భోజ్యా, బీలా, యూత్ సభ్యులు నాగరాజు, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మంజూరు

- తుంగతుర్తి ఎమ్మెల్యే సామేల్


జాజిరెడ్డిగూడెంలో నిర్మించిన పీర్ల కొట్టం షెడ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సామేల్


ఎమ్మెల్యే మందుల సామేల్‌కు వినతిపత్రం అందజేస్తున్న గ్రామీణ వైద్యులు

అర్వపల్లి : గృహలక్ష్మి పథకం ద్వారా నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మంజూరయ్యాయని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గుడిపల్లి మధుకర్‌రెడ్డి స్వచ్ఛందంగా సుమారు రూ.3లక్షలతో నిర్మించిన పీర్ల కొట్టం షెడ్‌ను సోమవారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. మేజర్ గ్రామ పంచాయతీ అయిన జాజిరెడ్డిగూడెంలో అన్ని సమస్యలను పరిష్కరించనున్నట్లు చెప్పారు. అనంతరం మధుకర్‌రెడ్డిని అభినందించి సన్మానించారు. కార్యక్రమానికి ముందు కోలాట బృందాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్ రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, శిగ నసీర్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, మాజీ చైర్మన్ ఇందుర్తి వెంకట్ రెడ్డి, బీరవోలు విక్రంరెడ్డి, ఎంపీటీసీ నాగమ్మ, దాసరి సోమయ్య, గుడిపల్లి సోమిరెడ్డి, నర్సింగ కృష్ణమూర్తి, కొమిరెల్లి బైరబోయిన మహరాజు, సైదులు, నర్సింగ వెంకటేశ్వర్లు, బింగి కృష్ణమూర్తి, అలువాల వెంకటస్వామి, కుంభం మధు పాల్గొన్నారు.

దాడులను అరికట్టాలని ఎమ్మెల్యేకు వినతి

గ్రామీణ వైద్యులపై నేషనల్ మెడికల్ కౌన్సిల్ దాడులను నిలిపివేయాలని కోరుతూ అర్వపల్లిలో సోమవారం ఆర్ఎంపీ, పీఎంపీ వేల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. గ్రామాల్లో ప్రజలకు తక్కువ ధరలో వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా వైద్యాన్ని నమ్ముకొని జీవనం సాగిస్తున్నామని చెప్పారు. తమకు పారామెడికల్ శిక్షణ ఇచ్చి ప్రభుత్వ పరంగా గుర్తించాలని, తమ వైద్య సేవలను వాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా ఆర్గనైజర్ డాక్టర్ జేరుపోతుల లక్ష్మణ్, మండల అధ్యక్షుడు మద్దెల రవి, శేఖర్, వెంకన్న, యాదగిరి, వెంకటేశ్వర్లు, వెంకటనారాయణ, నాగరాజు, బాసాని లక్ష్మయ్య, గడ్డం వెంకన్న, కామేశ్వరరావు, కడియం వీరయ్య, గుర్రం నరేష్, దిర్శనపు రాజేష్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో బక్రీద్ పర్వదినం


సూర్యాపేట : గాంధీనగర్‌లోని ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు


ముస్లిం పెద్దలకు శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకుడు సర్వోత్తమ్ రెడ్డి


అర్వపల్లి శివారులోని ఈద్గాలో..

సూర్యాపేట : త్యాగానికి ప్రతీకగా భావించే బక్రీద్‌ను ముస్లింలు సోమవారం గ్రామగ్రామాన భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఈద్గాలతో పాటు మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసి బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. గాంధీనగర్‌లోని ఈద్గాలో ముస్లింలు పెద్ద ఎత్తున ప్రత్యేక ప్రార్థనలకు హాజరయ్యారు. ప్రార్థనల అనంతరం వీరికి స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, ఏఐసీసీ మెంబర్ రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు కొప్పుల వేణారెడ్డి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత పెద్ద అత్తర్ మౌలానా, సయ్యద్ సలీం, కరీం, గయాస్, ఫాజిల్, బాబా పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే పండుగలకు గుర్తింపు

తెలంగాణ రాష్ట్రంలో మాజీ సీఎం కేసీఆర్‌తోనే పండుగలకు గుర్తింపు లభించిందని, ఈ గుర్తింపును ఇలాగే కొనసాగించాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి అన్నారు. సోమవారం బక్రీద్ సందర్భంగా సోమవారం జనగామ క్రాస్ రోడ్డులోని బాషనాయక్‌తండా ఈద్గాలో నిర్వహించిన ప్రార్థనల్లో పాల్గొని మాట్లాడారు. ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టా కిషోర్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, జెడ్పీటీసీ జీడి భిక్షం, ఎస్‌కె. రఫీ, జలీల్, సయ్యద్ సలీం, జానిబాయ్ తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని గ్రామాల్లో బక్రీద్‌ను ముస్లింలు సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మత గురువులు మాట్లాడుతూ బక్రీద్ యొక్క ప్రత్యేకతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సయ్యద్, చాంద్, షరీఫుద్దీన్, మదార్, రఫీ, హుస్సేన్, దాదేసాబ్, బందిసాబ్, ఉస్మాన్, నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల కేంద్రంలో ముస్లింలు సోమవారం బక్రీద్‌ను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లిం మత పెద్ద మౌలానా అబ్దుల్ ఆహద్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య నాయకులు గుండగాని రాములు గౌడ్‌లు ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మౌలానా అబ్దుల్ అహద్, ఎండీ జాన్, సయ్యద్ బాషా, అలీసాబ్, ఉస్మాన్, ఎస్‌కే.లాల్, అన్వర్, అమీర్, అటల్‌పీరా, ఆషిక్‌ఇలాహి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్) : త్యాగానికి ప్రతీకగా నిలిచే బక్రీద్‌ను మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని గ్రామాల్లో ముస్లింలు సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈద్గా వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో ఎండీ అస్గర్, ఎండీ రహీం భాష, ఎండీ మజీద్, అస్మత్, కాజా మొహినోద్దీన్, గని, మొహినోద్దీన్ భాష, ఎస్‌కే మీరా, కాజా ఖాన్, మహమ్మద్ రఫీ, తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : అర్వపల్లి శివారులోని ఈద్గాతోపాటు కుంచమర్తి గుట్టపై ఉన్న ఈద్గాలో మండల పరిధిలోని వివిధ గ్రామాల ముస్లింలు సోమవారం బక్రీద్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో మోల్‌సాబ్ నజీరుద్దీన్, కలెక్టరేట్ సీనియర్ అసిస్టెంట్ ఎంఏ.రషీద్, నిజాం, హబీబ్‌రహమాన్, హమీద్, జహంగీర్, ముక్తిసాబ్‌లు అంజద్, హర్షద్, మాజీ కోఆప్షన్ సభ్యుడు జానిపాష, అమీనుద్దీన్, అజీజ్, సయ్యద్, ఇమ్రాన్, గౌసుద్దీన్, యాకూబ్, బాషామియా, నజీర్, సలీం, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

నాగారం : మండలంలోని ఆయా గ్రామాల్లో ముస్లింలు సోమవారం బక్రీద్‌ను జరుపుకున్నారు. శాంతినగర్, నాగారంబంగ్లా, ఫణిగిరి, ఈటూరు తదితర గ్రామాల్లోని ఈద్గాల వద్ద ప్రార్థనలు నిర్వహించారు. సాయంత్రం వేళ ఖుర్బానీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మౌలాన మస్తాన్, షఫీ, యాకూబ్, నాగుల్‌మీరా, ఎస్‌కే.వలీ, పాష, జలాల్, కమాల్, అక్బర్‌పాష, జానీ, హుస్సేన్, బడేసాబ్, సయ్యద్, ఫరీద్, పాష, సైదా, యూసుఫ్ పాల్గొన్నారు.

చివ్వెంల : మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో సోమవారం ముస్లింలు బక్రీద్‌ను జరుపుకున్నారు. ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎండీ మునీర్ ఖాన్, షేక్ సర్దార్, ఎండీ ఖదిర్ ఆఫ్ ఖాన్, ఎండీ జాని ఆఫ్ ఖాన్, షేక్ బాలే సైదా, షేక్ నాగులు, షేక్ దస్తగిరి, షేక్ ఖాసీం, షేక్ అబ్బాసలీ తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : బక్రీద్ సందర్భంగా మండల కేంద్రంలోని ఈద్గా వద్ద ముస్లింలు సోమవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం మత గురువు అబీద్ బక్రీద్ విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మసీద్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఎండీ జహంగీర్, ఎండీ షకీల్, ఎస్ఏ రజాక్, ఎండీ అలీ, మహ్మద్ జాన్, ఎస్‌కె ఖాజామోహినోద్దీన్, అబ్బాస్ అలీ, గఫార్, రహీమ్ తదితరులు పాల్గొన్నారు.


తుంగతుర్తిలోని ఈద్గా వద్ద ప్రార్థనలు..


ఆత్మకూర్ (ఎస్) : ఏనుబాములలో..


పెన్‌పహాడ్ : అనంతారంలో..


నాగారం : ఫణిగిరిలో..


చివ్వెంల : వట్టిఖమ్మంపహాడ్‌లో..


నూతనకల్‌లో..

ప్రమాదకరంగా ప్రధాన రహదారి


అర్వపల్లి–కొమ్మాల మధ్య ప్రమాదకరంగా ఉన్న మూలమలుపు, రోడ్డుపైకి పెరిగిన కంపచెట్లు


కాసర్లపహాడ్ శివారులో..


బీటీ లేచిపోయి దెబ్బతిన్న రోడ్డు

- అర్వపల్లి–కొమ్మాల రోడ్డులో ప్రమాదకరంగా మూలమలుపులు
- కంపచెట్లతో అల్లుకుపోయిన దారి
- బీటీ రెన్యూవల్ చేయాలని ప్రజల వినతి

అర్వపల్లి : మండల పరిధిలోని అర్వపల్లి–కొమ్మాల ప్రధాన రహదారిపై మూలమలుపులతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. అయితే ఈ రహదారిపై మూలమలుపుల వద్ద ఎలాంటి సూచిక బోర్డులు లేవు. మూడు మండలాల ప్రజలు రాకపోకలు సాగించే ఈ రహదారిపై 9కిలోమీటర్ల దూరానికి గాను ఈ రోడ్డుపై 30కి పైగానే మూలమలుపులు ఉన్నాయి. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. మలుపుల మూలంగా ఎదురెదురుగా వాహనాలు వెళ్లే సమయాల్లో క్షణాల్లో ప్రమాదాలు జరుగుతున్నాయి. అలాగే పలుచోట్ల ఈ రోడ్డు కంపచెట్లతో అల్లుకుపోయింది.

బీటీ రెన్యూవల్ చేయాలని వినతి..

అర్వపల్లి నుంచి కొమ్మాల వరకు పలుచోట్ల బీటీ దెబ్బతిని గుంతలమయమైంది. కంకర లేచిపోయి గుంతలేర్పడి వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రహదారిపై జాజిరెడ్డిగూడెం, తుంగతుర్తి, నూతనకల్ మండలాల ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. రోడ్డును బీటీ రెన్యూవల్ చేయాలని, మలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేసి కంపచెట్లు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రమాదాలు జరగకుండా చూడాలి



అర్వపల్లి–కొమ్మాల రహదారిపై ప్రమాదాలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి. మూలమలుపుల వద్ద ప్రమాదాలను సూచించే బోర్డులు ఏర్పాటు చేయాలి. అలాగే కంపచెట్లను తొలగించాలి. బీటీ రెన్యూవల్ పనులను వెంటనే చేపట్టాలి.

– బొరోజు ఉపేందర్, కొమ్మాల

బీటీ రెన్యూవల్‌కు ప్రతిపాదనలు



అర్వపల్లి–కొమ్మాల ప్రధాన రహదారి బీటీ రెన్యూవల్ కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరు కాగానే పనులు చేపడతాం. మూలమలుపుల వద్ద గతంలో ఏర్పాటు చేసిన సూచిక బోర్డులు కొన్ని చోరీ కాగా మరికొన్ని పాడయ్యాయి. బీటీ రెన్యూవల్ చేసేటప్పుడు అన్ని సరిచేస్తాం.

– అశోక్, పీఆర్ ఏఈ

జగదీష్‌రెడ్డి అభిమానుల పాదయాత్ర పూర్తి


యాదాద్రికి చేరుకున్న నాయకులు

సూర్యాపేట : ఎమ్మెల్యేగా గుంటకండ్ల జగదీష్‌రెడ్డి హ్యాట్రిక్ విజయం సాధించడంతో ఆయన అభిమానులు మొక్కులు చెల్లించుకునేందుకు యాదాద్రికి చేపట్టిన పాదయాత్ర సోమవారం ముగిసింది. వారు యాదాద్రి ఆలయంలో మొక్కులు చెల్లించుకున్న అనంతరం ఎర్రవెల్లిలో కేసీఆర్‌ను, మాజీ ఎంపీ సంతోష్‌బాబులను మర్యాదపూర్వకంగా కలిశారు.

ఉత్తర్వులు విరమించుకోవాలి

అర్వపల్లి : సమగ్ర శిక్ష అభియాన్‌లో పనిచేసే కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులలో 61 ఏళ్లు నిండిన వారిని ఉద్యోగాల నుంచి తొలగించే ఉత్తర్వులను ప్రభుత్వం విరమించుకోవాలని సర్వ శిక్ష అభియాన్ పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్స్ సంఘం నియోజకవర్గ నాయకుడు దడిపల్లి వెంకట్ కోరారు. ఆదివారం విలేకరులతో మాట్లాడారు. 20 ఏళ్లుగా సమగ్ర శిక్ష అభియాన్‌లో విధులు నిర్వర్తిస్తున్న తమకు రిటైర్‌మెంట్ బెన్‌ఫిట్స్ ఇవ్వకుండా ఉద్యోగాల నుంచి తొలగించాలని చూడడం తగదన్నారు. ప్రభుత్వాలు ఇలాంటి ఉత్తర్వులు అమలు చేసే సమయంలో మానవతా దృక్పథంతో ఆలోచించాలని కోరారు.